తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు  నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి  కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
27 మార్చి 2024
పేజీలు : 08



# వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

- జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ..




**ములుగు ప్రతినిధి, మార్చి 26(జనంసాక్షి) :** వేసవి కాలంలో గ్రామలలో త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో త్రాగునీటి పై సమీక్ష సమావేశాన్ని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలంలో గ్రామాలలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గ్రామాల వారిగా జనాభా, నీటి నిల్వ సామర్థ్యం, మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ఫిల్లింగ్, హ్యాండ్ పంప్స్, వాటి పనితీరు గురించి అధికారులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. నిరుపయోగంగా ఉన్న హ్యాండ్ పంప్స్ ను మరమ్మత్తులు చేసి వెంటనే ఉపయోగంలోకి తేవాలని సూచించారు. వేసవికాలంలో త్రాగునీటి విషయంలో అధికారులు వాటర్ రిజిస్టర్ ను నిర్వహించాలని గ్రామంలో నూతనంగా మంజూరు ఐనా పనులు మరమ్మతులు చేసిన పనుల వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలని పేర్కొన్నారు. నీటి ఎద్దడి సమస్య ఉన్నా మిగతా 2లో..

# వడదెబ్బ నుండి రక్షించుకుందాం

- పలు సూచనలు, జాగ్రత్తలు వివరించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య

**ములుగు ప్రతినిధి,మార్చి26(జనం సాక్షి):** ఎండాకాలం ఎండలు విపరీతంగా కాస్తున్నందున, ప్రజలు వడదెబ్బకు గురి అయ్యే అవకాశం ఉన్నందున,జిల్లా లోని ప్రజలకు వడదెబ్బ తగలకుండా,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య వడదెబ్బను ఉద్దేశించి జిల్లా ప్రజలకు పలు సూచనలు, జాగ్రత్తలు వివరించారు.

వడదెబ్బ అనగా పెద్దలలో చిరాక మూర్చపోవడము లేదా కోమలోకి వెళ్లిపోవడము లాంటివి ఏర్పడటం,శరీర ఉష్ణోగ్రతలు 40డిగ్రీ సెంటిగ్రేట్ కు రావడము, తలనొప్పి,వికారము, మరియు వాంతులు, హృదయ స్పందన పెరగడం, శ్వాస పెరగడం,లాంటి లక్షణాలు కనిపిస్తాయి. పిల్లలలో ఆకలి లేకపోవడం, విపరీతమైన చిరాకు, మూత్ర విసర్జన తగ్గడం, గుంతలు పడిన కళ్ళు, మగత, మతిస్థిమితం కోల్పోవడం, మూర్చ ,ఏదైనా భాగం నుండి రక్తస్రావము ఏర్పడటం లాంటి లక్షణాలు పిల్లల్లో ఏర్పడతాయని తెలిపారు.వడదెబ్బకు గురైన వెంటనే,వ్యక్తిని



చల్లని ప్రదేశానికి తరలించాలని, చల్లని నీటితో శరీరాన్ని తుడవాలని,వ్యక్తికి వీలైనంత గాలి తగిలే విధంగా జాగ్రత్త వహించాలని,ఓఆర్ఎస్ ద్రావణం లేదా కొబ్బరి నీళ్లు ఇవ్వాలని తెలిపారు.వడదెబ్బ నుండి రక్షించుకునేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ సరిపడా నీరు త్రాగాలని, బయటికి వెళ్లేటప్పుడు త్రాగునీరు వెంట తీసుకెళ్లాలని,అడవి పనిలోకి, పొలం పనులకు వెళ్లేవారు,మీరుపుతోట పనులకు వెళ్లేవారు వెంట తప్పనిసరిగా త్రాగునీరు సరిపడినంత తీసుకెళ్లాలని,ప్రతి ఒక్కరూ సూర్య రష్మి నేరుగా పడకుండా ఉండుటకై బయటికి వెళ్లినప్పుడు తెల్లని రంగు గల కాటన్ వస్త్రాలను ధరించాలని, తలకు ఎండ తగలకుండా రుమాలు లేదా టోపీ లాంటివి ధరించాలని, ఎండ తగలకుండా తొడుగులు కూడా వాడా లాంటివి వాడాలని, తెలిపారు.పనులకు వెళ్లేవారు ఉదయం పూటనే త్వరగా పనులు ముగించుకోవాలని, అది కూడా ఉదయం 11గంటలకు ముగించుకోవాలి అని తెలిపారు. ఇక మధ్యాహ్నము 11నుండి మూడు గంటల వరకు ఎండ పనులు చేయకూడదని,ఎండలో ఆటలు ఆడకూడదని,ఆల్కహాల్ లాంటి మత్తు పానీయాలు, వేడిటీ, కాఫీలాంటివి తీసుకోకూడదని, మధ్యాహ్నం పూట వంట చేయకూడదని, దానివల్ల వేడి శరీరానికి తగులుతుందని, కాళ్లకు చెప్పులు లేకుండా నడవకూడదని,ఈ యొక్క జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ప్రజలకు ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లయితే వడదెబ్బకు గురైనట్లయితే వెంటనే మీ దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాలని వైద్యాధికారి నుండి చికిత్స తీసుకోవాలని తెలిపారు.

# లెక్కలన్నీ బరాబర్

- అవినీతి ఆరోపణలు ఎదుర్కుంటున్న మధుకర్ రెడ్డికి ఊరట!?
- సొసైటీ డైరెక్టర్ల ఫిర్యాదుతో దర్యాప్తు ముమ్మరం
- సొసైటీ పేరుతో పెట్రోల్ బంకు విషయమై మరో ఫిర్యాదు చేసిన డైరెక్టర్లు
- రికార్డులలో లెక్కలన్నీ స్పష్టం:డీసీసీబీ మేనేజర్
- ఉన్నతాధికారుల అదేశాల మేరకే తదుపరి చర్యలు:అసిస్టెంట్ రిజిస్ట్రార్

**బయ్యారం, మార్చి 26(జనంసాక్షి):** అక్రమాలకు అడ్డాగా బయ్యారం సొసైటీ మారిందంటూ గతంలో బయ్యారం సొసైటీ డైరెక్టర్లు కొందరు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు దర్యాప్తు ను వేగవంతం చేశారు.బయ్యారంలోని రైతు సహకార సంఘం(సొసైటీ) చైర్మన్ మూల మధుకర్ రెడ్డి రూ.54 లక్షల పద్దులను వ్యక్తిగత కారణాలకు వాడుకున్నారంటూ గత నెల డిసిఓ కి ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే.అయితే సొసైటీ పేరుతో ఎలాంటి పెట్రోల్ బంకు మంజూరు కాకున్నప్పటికీ రైతులకు అకౌంట్లలోని నగదును వాడుకున్నారంటూ సొసైటీ డైరెక్టర్లు మంగళవారం డీసీఓ కి ఫిర్యాదు చేయగా డీసీఓ ఆదేశాల మేరకు మంగళవారం అధికారులు బయ్యారం వ్యవసాయ రైతు సహకార సంఘం ను ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈరోజు మేరకు కార్యాలయంలోని రికార్డులన్నీ అధికారులు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డీసీసీబీ మేనేజర్ రాంబాబు ను వివరణ కోరగా...సొసైటీ డైరెక్టర్ల ఫిర్యాదు మేరకు బయ్యారం ప్రాథమిక వ్యవసాయ సంఘం కార్యాలయంలో రికార్డులన్నీ పరిశీలించగా లెక్కల్లో ఎలాంటి అవకతవకలు లేవని, రైతులకు రుణ రూపేనా(ఎరువులు)ఇచ్చిన నగదును తిరిగి జమచేశారని స్పష్టం చేశారు. అయితే ఎటువంటి అనుమతులు లేకుండా సొసైటీ కి సంబంధించి వ్యక్తిగత నిర్ణయాలు తీసుకున్న విషయమై డీసీఓ నుండి సొసైటీ చైర్మన్ గా పనిచేస్తున్న మూల మధుకర్ రెడ్డి కి ఇప్పటికే నోటీసులు పంపించారని ఆయన తెలిపారు.లెక్కల్లో ఎలాంటి అవకతవకలు లేకపోవడంతో తదుపరి చర్యలపై అసిస్టెంట్ రిజిస్ట్రార్ రాజేష్ ను వివరణ కోరగా






ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం తదుపరి చర్యలు చేపడతామని అన్నారు. అవినీతి ఆరోపణల నేపథ్యంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ని వివరణ కోరగా ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని,సొసైటీ విషయంలో లెక్కలకు సంబంధించి ఏ నిర్ణయమైనా డైరెక్టర్లతో కలిసి నిర్ణయం తీసుకున్నామని, ఉద్దేశపూరకంగానే ఆరోపణలు చేస్తున్నారని అయన మండిపడ్డారు.అయితే రికార్డుల తనిఖీల్లో ఎలాంటి అవకతవకలు లేనప్పటికీ ఏకపక్ష నిర్ణయాలతో దూకుడు చూపిస్తున్నారంటూ పాక్స్ చైర్మన్ పలువురు సోషల్ మీడియా వేదికగా కొద్దిరోజులుగా తీవ్ర విమర్శలు ఎదురుకుంటున్న సంగతి తెలిసిందే.కాగా తనిఖీ అధికారులు డీసీఓకు సమర్పించే నివేదికల ప్రకారం డీసీఓ ఎలాంటి చర్యలు చేపడతారోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# కొమ్మాల జాతరలో ప్రభ బండ్ల కోలాహలం



**వరంగల్ ఈస్ట్, మార్చి 26 (జనం సాక్షి) :** వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం వివిధ గ్రామాల నుంచి తండాల నుంచి వచ్చిన ప్రభ బండ్లతో కోలాహలంగా మారింది వివిధ రాజకీయ పార్టీల జెండాలతో కూడిన ప్రభ బండ్లు వరుసగా వస్తుండడంతో పాటు ఆయా గ్రామాల ప్రజలు డాన్సులు చేసుకుంటూ కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం చుట్టూ ప్రదక్షిణ చేయడం కనిపించింది అదేవిధంగా వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు అప్పచెప్పుకున్నారు భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్ని రకాల ఏర్పాటు చేశారు పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

# మైపతి అరుణ్ కుమార్‌ను అత్యధిక మెజార్టీ తో గెలిపించి పార్లమెంట్‌కు పంపుదాం

- **తుడుదెబ్బ జిల్లా కమిటీ సమావేశంలో నేతల తీర్మానం**

**ములుగు ప్రతినిధి, మార్చి 26(జనంసాక్షి) :** ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుదెబ్బ, ఆదివాసి విద్యార్థి సంఘం, ఆదివాసి మహిళ సంఘం ములుగు జిల్లా స్థాయి సమావేశం జిల్లా అధ్యక్షులు కొరగట్ల లక్ష్మణ్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో 9 మండలాల విద్యార్థి మహిళ తుడం దెబ్బ నేతలు, యువకులు అధిక సంఖ్యలో వివిధ గ్రామాల నుండి హాజరైనారు. ఈసారి ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీ లు లంబడిలకే టికెట్స్ కేటాయించిన నేపథ్యం లో లంబాడీలు ఎస్టీ లు కాదని నిత్యం పోరాటం చేస్తున్న మైపతి అరుణ్ కుమార్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించి తమ సత్తా చాటుతం అని ఏక గ్రివంగా తీర్మానం చేశారు, గూడెం గూడెం చీమల దండు ల కదిలి కోయ, నాయకపొడు ల సత్త చాటాలని అన్నారు, లంబాడీల వలన జాతి అంతరించి పోతుంది అని, అందుకే యువ నేత అరుణ్ కుమార్ ని గెలిపించి జాతి ని కాపడుకోవలని పిలునిచ్చారు. అనంతరం అరుణ్ కుమార్ మాట్లాడుతూ, లంబాడీల వలన ఆదివాసీలకు రిజర్వేషన్ లు అందక గోస పడుతూ పోరాటం చేస్తుంటే ఆదివాసీలను అమాయకులను చేసి టికెట్స్ ఇచ్చారని ఈసారి ఎన్నికల్లో గెలిచి పార్లమెంట్ నేను మొదటి సారి కొట్లాడి సాధించే అంశం లంబాడీల తొలగింపు అన్నారు, గోదావరి నది పై ఉన్న తుపాకుల గూడెం, దేవాదుల, నీరు కూడా మైధన ప్రాంతాలకు 20, లక్షల ఎకరాలు పోతుంది అని కనీసం స్థానిక ప్రజలకు ఒక ఎకరం నీరు లేవని గోదావరి నీటిని ఏజెన్సీ ప్రాంతాలకు తరిలిస్తానని అన్నారు. కేటిపిస్, మణుగూరు థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ల నుండి మా కరెంట్ వాట పై ఖిపిల్, బారజల కర్మాగారం, నవబారతి లో 15,000 ఆదివాసీల ఉద్యోగాలు వాటాను అందేలాచేస్తానని, ఐటిడిఎ ల బలోపేతం కూడా చేస్తా అన్నారు. ఈ సమావేశం లో ఆదివాసి తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లే బోయిన లక్ష్మణ్ రావు, మహిళ ఉపాధ్యక్షురాలు వట్టం సుభద్ర, విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్ని బెల్లీ గణేష్, ఉపాధ్యక్షులు కబ్బాక లక్ష్మణ్, ప్రచార కార్యదర్శి గావిడి నాగబాబు, జిల్లా నేతలు బడిశా ఆదినారాయణ, గట్టిపల్లి అర్జున్, తుడం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు పాయం కోటేశ్వరరావు, అన్నెబాయిన సమ్మయ్య, మండల అధ్యక్షులు మోకాళ్ళ వెంకటేష్ ప్రదాన కార్యదర్శి యాలం విక్రమ్, తాడ్వాయి మండల అద్యక్షులు మోకాళ్ళ వెంకటేష్ పాల్గొన్నారు.



# ప్లస్ మెంట్ డ్రైవ్ కు ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలు అందజేత

**నిర్మల్ బ్యూరో, మార్చి 26 (జనంసాక్షి) :** సారంగపూర్ మండలంలోని చించోలిలోని మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాల నిర్మల్ బాలుర-1 లో ఎంఎస్ఎన్ లాబరేటరీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఎంపీసీ బైపీసీలో, ద్వితీయ సంవత్సరం పరీక్షలు వ్రాసిన విద్యార్థులకు ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ కు సుమారుగా 35 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇంటర్వ్యూలో ఆరుగురిని ఎంపిక చేసి నియామక పత్రాలను అందజేశామని తెలిపారు. నిర్మల్ మైనారిటీ కళాశాల విద్యార్థి షోయబ్ అక్తర్ ఎంపిక అయ్యారు. ఉమ్మడి జిల్లా గురుకులాల సమన్వయకర్త శ్రీధర్ ప్రిన్సిపాల్ మహమ్మద్ ఫిరోజ్ జిల్లా అకాడమిక్ కోఆర్డినేటర్ హమీద్ పాల్గొన్నారు. ఎంపిక అయిన విద్యార్థులకు ప్రిన్సిపాల్, అధికారులు, టీచర్స్ అభినందనలు తెలిపారు.

# రికార్డులను ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలి

**సూపర్వైజర్ శ్రీలత**

**ఖానాపూర్ మార్చి 26 (జనంసాక్షి) :** అంగన్వాడీ కేంద్రాలలో రికార్డులను ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలని సూపర్వైజర్ శ్రీలత అన్నారు. మంగళవారం సాధారణ తనిఖీలలో భాగంగా రాజూరా అంగన్వాడీ కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి అంగన్వాడీ కార్యకర్తలకు సూచనలు చేశారు. గర్భిణీ స్త్రీలకు, పిల్ల తల్లులకు సకాలంలో మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. ఆమె వెంట స్థానిక అంగన్వాడీ టీచర్లు ఉన్నారు.

# కుంట సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు

- **అధికారులకు సమస్యను వివరించిన చైర్మన్**



**ఖానాపూర్ మార్చి 26 (జనంసాక్షి) :** బొడ్డోని కుంట దుర్గంధం వెదజల్లుతున్నదని కాలనీవాసులు వాపోతున్న నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం స్పందించారు. మంగళవారం ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులచే బొడ్డోని కుంట ప్రాంతాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అధికారులకు ప్రజా సమస్యలను చైర్మన్ వివరించారు. స్పందించిన అధికారులు మురికి నీరు చేరకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. అలాగే వాగు నుండి శుద్ధ జలాన్ని కుంటకు రప్పించినట్లయితే మూగజీవాలు సేదతీరేందుకు అనుకూలంగా ఉంటుందని వారు ప్రణాళికలు చేస్తున్నారు. కుంట ను సందర్శించిన వారిలో తాహసిల్దార్ శివరాజు, మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, ఇరిగేషన్ ఏఈ నవీన్, ఆర్ఐ రాజేశ్వర్ లతో పాటు కౌన్సిలర్ కుర్మ శ్రీనివాస్, నాయకులు పరిమి సురేష్, జన్నారపు శంకర్, ఉన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న బొమ్మెర గ్రామస్తులు

- **సామాజిక మాధ్యమాల ద్వారా విరాళాల సేకరణ**
- **మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత**
- **ఫలించిన కానిస్టేబుల్ అశోక్ కృషి**



పాలకుర్తి, మార్చి 26 (జనంసాక్షి) సామాజిక మాధ్యమాల ద్వారా విరాళాలను సేకరించిన మండలంలోని బమ్మెర గ్రామస్తులు మానవత్వాన్ని చాటుకున్నారు. వాట్సప్ గ్రూపుల వేదికగా మృతురాలి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని కోరడంతో గ్రామస్తులు స్పందించారు. తమ వంతు సహాయ, సహకారాలను అందించారు. మండలం లోని బమ్మెర గ్రామానికి చెందిన పసుల శ్యామల అనారోగ్యంతో బాధపడుతూ ఫిబ్రవరి 28న మృతి చెందడంతో పేదరికాన్ని అనుభవిస్తున్న మృతురాలి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేం దుకు బమ్మెర గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ పెంతల అశోక్ వాట్సప్ వేదికగా 40 వేల 131 రూపాయలను విరాళాలుగా సేకరించారు. సేకరించిన విరాళాలను మృతురాలి కుమార్తె జాన్విక పేరును ఎల్ఐసి లో ఫిక్స్ డిపాజిట్ చేసి బాండును మృతురాలి కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. మృతు రాలికి భర్త తోపాటు ఇద్దరూ చిన్నారులు ఉన్నారని, కటిక పేదరికాన్ని అనుభవించడంతో ఆర్థికంగా అండగా నిలిచామని తెలిపారు. పార్టీలకతీతంగా పేదల కుటుంబాన్ని ఆదుకు నేందుకు గ్రామస్తులు ముందుకు రావడం అభినందనీయమని పలువురు గ్రామస్తులను అభినందించారు. మా కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచిన గ్రామస్తులందరికీ మృతురాలి భర్త రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దార శంకరయ్య, దేవసాని నరేష్, మారం రవి కుమార్, జోగు గోపి, చినూరి సోమయ్య, కళ్లెం నరసింహులు, జున్ను సంపత్, బోయిని యాకయ్య, జంపాల అనిల్, మేడిద ప్రశాంత్, దొంతరబోయిన ఉప్పలయ్య, ఎల్ల స్వామి, దేవసాని ఉపేందర్ (కవి), తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన క్వాలిటీ కంట్రోల్ అధికారి



**వెంకటాపూర్, మార్చి26 (జనం సాక్షి):** వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట, లక్ష్మీపురం గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలు చేసిన పనులను మంగళవారం క్వాలిటీ కంట్రోల్ అధికారి కేతావత్ ధరమ్ సింగ్ పరిశీలించారు. లక్ష్మీదేవిపేట లో తుమ్మలకుంట, పెద్దమ్మ కుంట, రోడ్డు పనులను పరిశీలించి అనంతరం లక్ష్మీపురం రోడ్డు పనులను పరిశీలించారు. వారి వెంట టెక్నికల్ అసిస్టెంట్ కోరే కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు రాధిక, భాస్కర్, సారంగపాణి, రామాచారి, మెట్లు శీను, బిక్షపతి తదితరులు ఉన్నారు.

# వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

గ్రామాలను గుర్తించి ప్రతి ఇంటికి నీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వేసవికాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున గ్రామాలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని రాబోయే మూడు నెలల లో గ్రామాలలోని ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, ఎన్పిడీసీఎల్ డిఈ నాగేశ్వరరావు, ఆర్ డబ్ల్యు ఎస్ఎస్ మల్లేశం, మండలాల ప్రత్యేక అధికారులు, గ్రామాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# గ్రూప్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ

**ములుగు ప్రతినిధి,మార్చి26(జనం సాక్షి):** ములుగు జిల్లా కేంద్రంలోని ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఎస్సీ అభ్యర్థులకు గ్రూప్-1, గ్రూప్-2,గ్రూప్-3, ఇతర, పోటీ పరీక్షలకు మూడు నెలలపాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఎస్సీ అభివృద్ధి అధికారి తుల రవి ఒక ప్రకటన విడుదల చేశారు. ఇందుకు గాను 78మంది అభ్యర్థులకు రెసిడెన్సియల్ పద్దతిలో శిక్షణ ఇవ్వనున్నారు. ఏదైనా డిగ్రీ ఉతీర్ణలైన వారు అర్హులని పేర్కొన్నారు. ములుగు జిల్లా కేంద్రం నుండి గ్రూప్స్ కోచింగ్ రెసిడెన్సియల్ పద్దతిలో ఇవ్వబడుతుంది. అర్హులైన విద్యార్థులు జిల్లా కేంద్రం లో ఉన్నటువంటి సంక్షేమ భవన్ లో గల ములుగు షెడ్యుల్డ్ కులముల అభివృద్ధి అధికారి కి మీ యొక్క సర్టిఫికెట్లు అనగా కులము, ఆదాయము, ఎస్ఎస్సి, ఇంటర్, డిగ్రీ, ఆధార్ కార్డు జిరక్స్ మరియు ఫోటో తో కార్యాలయం నందు తేది 27 మార్చి 2024 మరియు 28 మార్చి 2024 వరకు, సమర్పించవలసిందిగా కోరారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొగలరు. గతంలో శిక్షణ తీసుకున్నవారు అనర్హులుగా ప్రకటించబడును.

# టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

- **టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు కొమ్మనబోయిన యాకయ్య**

**తొర్రూరు టౌన్ :మార్చి 26 (జనం సాక్షి) :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) మహబూబాబాద్ జిల్లా ద్వితీయ మహాసభను జయప్రదం చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా నాయకులు కొమ్మనబోయిన యాకయ్య అన్నారు. మంగళవారం స్థానిక డివిజన్ కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కలం కార్మికుల హక్కుల ను పరిరక్షించడానికి అనునిత్యం కృషి చేస్తున్న సంఘం టిడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. మార్చి 28 వ తేది గురువారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ కాలనీలో జర్నలిస్ట్ బందగి స్వయం ఉల్లాఖన్ ప్రాంగణంలో నిర్వహించే రెండవ మహాసభను కలం కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో జర్నలిస్టులు చేను రామకృష్ణ, సర్వి నాగరాజు, పొడగంటి శేఖర్, పున్నం సారయ్య, కటకం రమేష్, పల్లె దేవేందర్, వేర్పుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

**బయ్యారం,మార్చి 26(జనంసాక్షి):** బయ్యారం మండల కేంద్రంలో సోమవారం రాత్రి మండల కేంద్రానికి చెందిన యువకుడు ద్విచక్ర వాహనం నడుపుతూ అదుపుతప్పి కరెంటు పోల్ ను ఢీ కొనడంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే మహబూబాబాద్ లోని ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పందుతున్నాడు. ప్రస్తుతం పరిస్థితి మెరుగ్గానే ఉన్నట్లు సమాచారం.

## ఘనంగా సుస్మితా పటేల్ జన్మదిన వేడుకలు



**వరంగల్ ఈస్ట్, మార్చి 26 (జనం సాక్షి)** వరంగల్ నగరంలోని అండర్ రైల్వే గేట్ ఇసుక అడ్డా జంక్షన్ వద్ద మంగళవారం కొండ సుస్మితా పటేల్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్థానికులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్, మాజీ కార్పొరేటర్ కత్తెరసాల వేణుగోపాల్, బాసాని శ్రీనివాస్, కత్తర్ శాల శ్రీధర్, షేర్ల కిషోర్, ఎంఏ జబ్బార్, చాంద్ పాషా, హసన్ అలీబేగ్, బత్తిని వసుంధర కన్నెబోయిన సునీత అనిల్ జి క్రాంతి శ్రీరామ్ రాజేష్ కెడల పద్మ జనార్ధన్ నారగోని స్వప్న మురళి కటకం పెంటయ్య, కుమారస్వామి బొలుగొడ్డు అనిల్, నిశాంత్, రంజిత్ ,అఖిల్, మంతెన సునీత, లావణ్య ,కుమార్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు

## రంగసాయిపేటలో బొడ్రాయి మండల పూజ



**వరంగల్ ఈస్ట్, మార్చి 26 (జనం సాక్షి)** వరంగల్ నగరంలోని రంగ సాయిపేట బొడ్రాయి 41 రోజు మండల పూజ శ్రీ రామాలయం ముందు నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేద పండితులైనటువంటి వేలిదే నరసింహమూర్తి ప్రదీప్ శర్మ ప్రభాకర్ శర్మ భార్గవ శర్మ మణికంఠ శంకర్ గురుస్వాములు మరియు రామాలయం అర్చకులు శ్రీధర్ ఆచార్యులు పూజలు నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో కొల్లూరి కొల్లూరి యోగానంద్ స్వరూప దంపతులు పాల్గొని దూప దీప నైవేద్యం సమర్పించినారు భక్తులు సత్య నారాయణ సోమ మనోహర్ తిరుపతిరెడ్డి కరగల రామదాసు నాగెల్లి సత్యనారాయణ మున్సిపల్ సిబ్బంది భక్తులందరూ కూడా పాల్గొన్నారు తదనంతరం దద్దోజనం కదంబం ప్రసాదాలు భక్తులకు ఇవ్వడం జరిగింది

## మల్లారం గ్రామ పంచాయతీ రికార్డులు తనిఖీ

### ఎంపిడిఓ శ్యామ్ సుందర్




**మల్హర్, మార్చి 26 (జనంసాక్షి)** మండల కేంద్ర పరది లోని మల్లారం గ్రామ పంచాయతీ కార్యాలయం లో వాటర్ సప్లై కీ సంబంచిన సేవన్ రిజిస్టర్స్, ఎంజిఎన్ఆర్ఇజిస్ కు చెందిన రికార్డ్స్ ను ఎంపిడిఓ కె. శ్యామ్ సుందర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుచు వేసవి కాలంలో నీటి ఎద్దడీ రాకుండా గ్రామం లో ఉన్న అన్ని బోరింగ్లు రిపేర్ చెయ్యాలి కార్యదర్శి ని ఆదేశించారు.నర్సరీ లోని మొక్కలు ఎదుగుదల కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి చెలకల రాజు యాదవ్, కారోబార్ జె. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హెలీ పండుగ వేళ విషాదం

### స్నానానికి వెళ్లిన వ్యక్తి గల్లంతు



**నెరడిగొండ మార్చి26( జనం సాక్షి)**హెలీ పండుగ పూట మండలంలోని వాగ్దారి గ్రామ ంలో విషాదం చోటుచేసు కుంది. కడం వాగులో స్నానానికి వెళ్లి ఓ వ్యక్తి గలంతయ్యాడు.వివరాల్లోకి వెళ్తే ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండంలం గంగాపూర్ గ్రామానికి చెందిన భారత్ అనే వ్యక్తి బతుకుదేరువుకై నెరడిగొండ మండలంలోని వాగ్దారి గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం వచ్చి కూలినాలి చేసుకుని బ్రతికే క్రమంలో సోమవారం రోజున హెలీ ఆడిన అనంతరం గ్రామ సమీపంలోని కడం వాగులో స్నానానికి వెళ్లి గలంతయ్యారు.గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. గాలింపు చర్యలు చేపట్టాగా రాత్రి వరకు ఆచూకీ లభ్యం కాలేదు.మంగళవారం ఉదయం గజ్జయితాగాళ్ళు రాలేకపోవడంతో దిక్కు తోచని పరిస్థితిలో ఈత వచ్చే స్థానికులు కొందరు సాహసం చేశారు.ప్రమాదవశాత్తు వాగులో మునిగి మృతి చెందిన మృతదేహాన్ని స్థానికులు వెలికి తీశారు.బాధిత కుటుంబ సభ్యులకు మృతదేహానికి అప్పగించారు.కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు పోలీసులు పంచనామా చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

## రక్తదానం చేయడం సామాజిక సేవా కార్యక్రమం

### కేయూ వైస్ ఛాన్సలర్ రమేష్




**వరంగల్ ఈస్ట్, మార్చి 26 (జనంసాక్షి)**రక్తదానం చేయడం ఒక సామజిక సేవాకార్యక్రమం గా భావించి రక్తదానానికి యువతీ యువకులు స్వచ్ఛందంగా ముందుకు రావాలి అని కాకతీయ విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్ అన్నారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం అధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ రక్తదాన శిబిరానికి తాటికొండ రమేష్ ముఖ్య అతిధిగా హాజరై రక్తదాన శిబిరం ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేసినారు.ఈ సందర్భంగా ఉపకులపతి : తాటికొండ రమేష్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ఒక సామజిక సేవాకార్యక్రమం గా భావించి రక్తదానానికి యువతీ యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి తలసీమియా బాధితులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ రక్తదానంతో ఆపదలో ఉన్నవారికి పునర్జన్మ ఇవ్వొచ్చన్నారు. ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు తమ రక్తాన్ని దానం చేయడం గొప్ప విషయం అన్నారు. పాలకవర్గం మాట్లాడుతూ తలసేమియా పేషెంట్లకు అనునిత్యం చాలా రక్తం అవసరమని వారికోసం విద్యార్థులు రక్తదాన చేయడం అభినందనీయం అని పేర్కొంటూ ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం కర్తవ్యంగా భావించాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కు పాలకవర్గం తరుపున కృత్ఞతలు తెలియచేసినారు. వేసవి కాలంలో రక్తదాతలు ముందుకు రావాలని కోరారు .ఈ రక్త దాన శిబిరం కార్యక్రమం లో కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుల్లా రమేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ చందులాల్, డాక్టర్ శ్రీనివాస్, కళాశాల పిఆర్ఓ డాక్టర్ . ఆదిరెడ్డి పాల్గొన్న కార్యక్రమంలో ముగ్గురు కళాశాల అధ్యాపకులు డాక్టర్ అంజన్ రావు, డాక్టర్ శ్రీధర్ కుమార్, డాక్టర్ సంజీవ, 80 మంది విద్యార్థిని ,విద్యార్థులు రక్తదానం చేశారు.హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు : ఈ. వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు: డాక్టర్ మాగంటి శేషుమాదవ్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, బిళ్ళ రమణారెడ్డి, డాక్టర్ చిర్రా రాజు, డాక్టర్ శేషు, డాక్టర్ హరి కుమార్, కనకయ్య, సురేష్, డాక్టర్ నాగయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలనాథ స్వామి దేవస్థానంలో ఘనంగా చక్రస్నానం







**స్టేషన్ ఘన్పూర్ , మార్చి 26 , ( జనం సాక్షి ) :**మండల కేంద్ర ంలోని గుట్టపై వెలిసిన శ్రీ తిరుమల నాథ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లోభాగంగా మంగళ వారం రోజున ఉదయం నుండి సాయంత్రం వరకు చేసి న ప్రత్యేక పూజల్లో భాగంగా మహా పూర్ణాహుతి, 105 కలశాలతో శతఘటభిషేకం,చక్ర స్నానం, పుష్పయాగం కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు కలకోట రామానుజాచార్యులు, జీడి కంటి వరుణాచార్యులు వారి బృందంచే ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు భక్తులుఅధిక సంఖ్యలోహాజరయ్యారు. స్వామివారి చక్రస్నానం అనంతరం, భక్తులు పుణ్య స్నానం చేశారు.భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామి వారికి మొక్కులుచెల్లించుకుని,తీర్థ ప్రసాదాలుతీసుకు న్నారు. ఈ కార్యక్రమంలో కలకోట రంగాచారి, కలకోట రామానుజా చార్యులు,జీడి కంటి వరుణాచార్యులు, తూప్రాన్ వెంకట శేషా చార్యులు, ఆరుట్ల మనుదీపాచా ర్యులు,శ్రీరంగం వెంకటనరసి ంహాచార్యులు, అమరావ ది రామ నరసింహచార్యులు, భక్తులు గన్ను శ్రీనివాస్, యాద శ్రీనివాస్,కొలిపాక సునీతసతీష్,సరితప్రభాకర్, కుంభం నరేందర్, కుంభం మధు, రాజయ్య, తెల్లాకుల రావ ంకృష్ణ,రాజశేఖర్,సునీత,నికిత ,హేమలత, హారిక, దేవకి, హరిప్రియ, కళావతి, రమేష్,కార్తీక్,నరేష్, రాజు తిరుమలనాథ స్వామిదేవస్థాన చైర్మన్ నీల నరసింహు లు ముదిరాజ్, వైస్ చైర్మన్ రేండ్ల సమ్మయ్య, డైరెక్టర్ల ఇంచార్జ్ బొజ్జ రాజు ముదిరాజ్, డైరెక్టర్లు ప్రతాపగిరి కుమారస్వామి, గట్టు రాజు, గట్టు రమ రమేష్, గుంటి నరేష్,గోనెల రాజేందర్,ముప్పిడి రాములు,పొన్న సత్యనారాయణ, మోటం రామకృష్ణ,భక్తులు తదితరు లు పాల్గొన్నారు.

## జాతీయ బిసి సంఘము ఆధ్వర్యంలో సన్మానం



**మల్హర్, మార్చి 26(జనంసాక్షి)** ఈరోజు జాతీయ కాంగ్రెస్ పార్టీ నేషనల్ కోఆర్డినేటర్, ఓబిసీ,టిపిసిసి అధికార ప్రతినిధి, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి తెలంగాణ బీసీ ముద్దుబిడ్డ ఉద్యమ నాయకుడు, కత్తి వెంకటస్వామి గౌడ్ తొలిసారి భూపాలపల్లి జిల్లాకు పర్యటనకు వచ్చినందున వారిని జాతీయ బీసీ సంఘం జిల్లా ఇంచార్జి విజ్జిగిరి సమ్మయ్య ఆధ్వర్యంలో భూపాల్ పల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీ కుల గణగన వెంటనే ప్రక్రియ మొదలు పెట్టాలని, ప్రభుత్వం స్థానిక సంస్థ ఎలక్షన్ లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని, బీసీ కులాల కార్పొరేషన్ లో పాలక వర్గం గా నియమించాలి. ప్రతి కార్పోరేషన్ కు ప్రతి సంవత్సరం వెయ్యి కోట్లు బడ్జెట్ కేటాయించాలని, ప్రభుత్వం ఇచ్చే నామినేట్ పోస్టులలో బడుగు బలహీనవర్గాల బీసీలను గుర్తించి ఎంపిక చేయాలి, ఎమ్మెల్యేగా అవకాశం లేని కులాలకు ఎమ్మెల్సీ, రాజ్య సభ కు ఎంపిక చేయాలి. బడుగు బలహీన వర్గాల బీసీల సమస్యలు రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరుచున్నాము. వారు సానుకూలంగా స్పందించి బీసీల అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు.

# రియల్ ఎస్టేట్ ముఠాలకు అడ్డాగా మారిన రెవెన్యూ కార్యాలయం

## అసైన్డ్ భూమిసర్వే నెంబర్ 601/2 లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న పట్టించుకోని రెవెన్యూ అధికారులు

### సీపీఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్




**నర్సంపేట జనం సాక్షి (మార్చి 26)**నర్సంపేట పట్టణంలోని కాకతీయ నగర్ శివారులోని సర్వే నెంబర్ 601/2 అసైన్డ్ చేసిన భూమిని ప్రభుత్వం పిఓటి ఆక్ట్ చట్టం ప్రకారం స్వాధీనం చేసుకోవాలని, సిపిఎం నర్సంపేట పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ డిమాండ్ చేశారు. మంగళవారంనర్సంపేట తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం రెవెన్యూ ఇన్స్పెక్టర్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి అనుమకొండ శ్రీధర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ అసైన్డ్ భూమినీ రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం వాడుకుంటున్న అసైన్డ్ దారుడు నుండి భూమిని రెవెన్యూ అధికారులు తిరిగి తీసుకోవాలి అన్నారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నర్సంపేట రెవెన్యూ అధికారుల కనుసన్నల్లో ధర్జాగా ప్రభుత్వం భూముల అక్రమణలో చెలరేగిపోయిన భూకబ్జాదారులు .ఈ ప్రభుత్వంలో కూడా అధికారులు అదే సహకారంతో నేటికీ ఆ కబ్జాదారులు పద్ధతిని కొనసాగిస్తున్నారు. భూకబ్జాదారుల పక్షాన నర్సంపేట రెవెన్యూ అధికారులు పనిచేస్తూ ప్రభుత్వ భూములను గాలికి వదిలేస్తున్నారని .ఇది ఎంతలా అంటే రియల్ ఎస్టేట్ వ్యాపార ముఠాలకు అడ్డాలుగా రెవెన్యూ కార్యాలయంని చేసుకొని మరి కబ్జాలకు పాల్పడుతున్నారు. ఈ భూకబ్జా దారుల ఆగడాలకు అడ్డుకట్ట వేసేది ఎవరు లేక ప్రభుత్వ భూములను తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎటువంటి అనుమతులు లేకుండా అమాయక ప్రజలకు ఎక్కువ ధరకు అమ్మకాలు చేస్తూ కోట్లు సంపాదిస్తున్నారు. 601/2 అసైన్డ్ భూమినిఇప్పటికి అనేక సార్లు అమ్మకానికి పెడుతుంటే సిపిఎం పార్టీ గా అడ్డుకొవడం జరిగింది,అసైన్డ్ భూములను సాగు తప్ప భూమి తో వ్యాపారం చేయకూడదని పి ఓ టి చట్టం చెప్తుంటే 601/2 అసైన్డ్ భూమిని మాత్రం అమ్మకాలు చేసి అందులో నుండి పైపులు వేసి రోడ్లు తీస్తుంటే రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు, పి ఓ టి చట్టం ప్రకారం స్వాధీనం చేసుకునే అవకాశం ఉన్న అధికారులూ మాత్రం మౌనం గా ఉండటంలో ఆంతర్యం ఏమిటని . పరోక్షంగా భూకబ్జాదారులకు రెవెన్యూ అధికారులు సహకరిస్తున్నారని అన్నారు ఇప్పటికైనా అధికారులు ప్రజల కోసం పనిచేయాలి తప్ప భూకబ్జాదారుల కు కాదు అనే విషయాన్ని గుర్తించి సర్వే నెంబర్ 601/2 లోని పి ఓ టి చట్టం ద్వారా భూమిని స్వాధీనం చేసుకొని భవిష్యత్ ప్రభుత్వ అవసరాలకు ఈ భూమి ఉపయోగించాలని లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటాలు చేస్తామని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, కలకోట్టి అనిలు ఎండి ఫరీదా, వర్దంతి విజయ బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, బి లక్ష్మి యకలక్ష్మి కొండి మల్లయ్య, నాగరాజు, ఐటిపాముల వెంకన్న తోటకూరి రజిత, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యక్షుడిని విస్మరించరంటూ ఆరోపణ

## ఉపాధ్యక్షుడిని విస్మరించరంటూ ఆరోపణలి

## శిలాఫలకంపై ఉపాధ్యక్షుడి పేరు లేకుండా చేశారని గంగుల ఫైర్

## దళితుడిగా ఉన్నందుకే చిన్న చూపా!?: గంగుల సత్యనారాయణ



**బయ్యారం, మార్చి26(జనంసాక్షి):**ఈనెల 7 న బయ్యారం సొసైటీ పరిధిలో రైతు విశ్రాంతి భవన నిర్మాణానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. అయితే శంకుస్థాపన సమయంలో ఏర్పాటు చేసిన శిలాఫలకంపై ఇప్పుడు విమర్శ చేస్తున్నారు సొసైటీ ఉపాధ్యక్షులు గంగుల సత్యనారాయణ. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ... బయ్యారం మండలంలో ఏర్పాటు చేసిన రైతు విశ్రాంతి భవన శంకుస్థాపన లో తనకు అవమానం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. సొసైటీ డైరెక్టర్ గా ఉన్న మూల మధుకర్ రెడ్డి తన పేరును శిలా ఫలకంపై లిఖింపజేసుకోవడంలో ఉన్న శ్రద్ధ ఉపాధ్యక్షుల పదవికి విలువనివ్వడంలో లేదని అయన ఆరోపించారు. అధ్యక్షులు పేరు కిందే ఉండాల్సిన ఉపాధ్యక్షుల పేరును డైరెక్టర్ల పేర్లలో ఉద్దేశపూరకంగానే వ్రాయిం చారని అన్నారు.అగ్ర కులమనే దురహంకారంతో ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్న తాను దళితుడిననే చిన్న చూపు తూనే ఉద్దేశ్యపూరకంగా చేసారంటూ మండిపడ్డారు. సీఈఓగా వ్యవహరిస్తున్న అనూష ఈ విష యంపై స్పందించకపోవడం బాధాకరమని అయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇదిలా ఉంటే శిలాఫలకాలపై పేర్ల నమోదుపై కుల రాజకీయాలు సరైందికాదని, అయినా శిలాఫలకాలపై పేర్ల నమోదుకు సంబంధించిన ప్రోటోకాల్ తనపరిధి కాదని తేల్చి చెప్పారు.

# ఎన్నికలు విజయవంతం చేసేందుకు సమిష్టిగా పని చేయాలి

### ఆర్ డి ఓ డిఎస్ వెంకన్న

స్టేషన్ ఘన్ పూర్ , మార్చి 26



, ( జనం సాక్షి ) :డివిజన్ కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం అర్ డి ఓ (ఎన్నికల రిటర్నింగ్ అధికారి) డిఎస్ వెంకన్న ఘనపూర్ ఆధ్వర్యంలో బి ఎల్ ఓ లకు, బి ఎల్ ఓ సూపర్ వైజర్లకు , సెక్టరియల్ అధికారులకు ఎన్నికల నిర్వహణ పై అవగాహన సమావేశం నిర్వహించడం జరిగినది.ఈసందర్భంగా ఆర్డిఓ వెంకన్న మాట్లాడుతు బి ఎల్ ఓ లు ఓటరు జాబితా నందు మొదటి పేజీ లో పోలింగ్ కేంద్రం నంబర్ పోలింగ్ కేంద్రం పేరు, లొకేషన్ ఇతరత్రా వివరములు సరిగ్గా ఉన్నవా అనేది పరిశీలన చేసుకోవాలని,డబుల్, మరణించిన ఓటర్ల జాబితాలు తయారు చేయాలని,85 సంవత్సాంలు దాటిన,అంగ వైకల్యం ఉన్న ఓటర్లు అందరికీ 12(డి) ఫారాలు పంపి ణీ చేయాలని,వారి వద్ద నుండి మరల 12-డి ఫారాలు తీసుకుని కార్యాలయం నందు సమర్పించాలని అట్టి ఫారం ద్వారా వారు ఇంటి నుండే ఓటు వేసే అవకాశం కల్పించడం జరుగుతుందని అన్నారు.సెక్టరియల్ అధి కారులు అన్నిపోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయా ల గురించి స్వయంగాపర్యవేక్షించి నివేదిక ఇవ్వాలని,బి ఎల్ ఓ లు, సెక్టోరియల్ అధికారులు, సూపర్వైజర్ అధికారులు అందరూ ఎన్నికల విధులలో పై అధికారు లు చెప్పిన సూచనలుతూ విజయవంతంగా పూర్తి చేయుటకు అంద రూ సమిష్టిగా పని చేయాలని తెలియచేసినారు. ఈ తహసీల్దార్ విజయ్ కుమార్ , అర్జున్, రవీందర్, సెక్టరియల్ అధి కారులు, బి ఎల్ ఓసూపర్వైజర్ లు, అధికారులుబి ఎల్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని మార్చొదు



**నెరడిగొండ మార్చి23 (జనం సాక్షి)** మండలంలోని సావర్గాం గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని రోడ్ సావుర్గాంలో కొనసాగి ంచడానికి చేస్తున్న ప్రయ త్నాని మానుకోవాలని గ్రామస్తులు మంగళవారం రోజున అంగన్వాడీ సెంటర్ ఆవర ణలో నిరసన తెలియజేసి ఐసీడీఎస్ సూపర్వైజర్ మంజులా ను వినతిపత్రాన్ని అందజేశారు.అంగన్వాడీ టీచర్ నెల రోజుల నుంచి మా గ్రామ సెంటర్లో వాస్తలేరని పేర్కొన్నారు.అంగన్వాడీ కేంద్రం మా గ్రామం నుంచి ప్రక్క గ్రామానికి మార్చితే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.యధావిధిగా మా గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని కొనసాగించాలని లేని యెడల జిల్లా కలెక్టర్ వరకు వెళ్లి న్యాయ పోరాటం చేస్తామని గ్రామస్తులు పేర్కొన్నారు.ఐసీడీఎస్ సూపర్వైజర్ సానుకూలంగా స్పందించి గ్రామస్తుల అంగీకారం ప్రకారం న్యాయం చేస్తామని తెలిపారు.

# భవన నిర్మాణ దారులు నిబంధనలు పాటించండి

## బల్దియా కమిషనర్ అశ్వినితానాజీ వాకడే



**వరంగల్ ఈస్ట్, మార్చి 26 (జనం సాక్షి)** భవన నిర్మాణ దారులు నిబంధనలు పాటించాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే అన్నారు.భవన నిర్మాణదారులు అనుమతుల జారీ కోసం దరఖాస్తులు చేసిన నేపథ్యంలో వాస్తవికతను మంగళవారం కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలి ంచారు.ఈ సందర్భంగా నగర పరిధిలోని ఆకుతోట కన్వెన్షన్ హాల్ ప్రాంతం ఉర్సు గుట్ట సమీపంలో, వాల్ మార్ట్ సమీపంలో, ఓల్డ్ బీట్ బజార్ ప్రాంతాల్లో పర్యటించి భవనాలు నిర్మించే స్థలాలను పరిశీలించారు.నిబంధనలు పాటించిన నిర్మాణాలకు మాత్రమే అనుమతులు జారీ చేస్తామని, మునిసిపల్చట్టం -2019 ప్రకారం ఎలాంటి డివియేషన్ లేకుండా నిర్మాణాలు చేపట్టాలని ఈ సందర్భం గా కమీషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ వెంకన్న, బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డా. రాజేష్, టి పి ఓ లు సుష్మ, బషీర్, సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీకేఎం హాస్పిటల్కు జంబో కూలర్ల అందజేత



**వరంగల్ ఈస్ట్, మార్చి 26 (జనం సాక్షి)** రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు కుమార్తె కొండ సుస్మిత పటేల్ చిట్టెక్క జన్మదినం సందర్భంగా వరంగల్ సికేఎం ఆసుపత్రిలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో నాలుగు జంబో కూలర్స్ అనేక రకాల పండ్ల పంపిణీ బాలింతలకు పెద్ద ఎత్తున పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గోపాల నవీన్ రాజ్ మాట్లాడుతూ తాను కొండ సుస్మిత పటేల్ కు ఫోన్ చేయగా చలించిన సుస్మిత పటేల్ వెంటనే జంబో కూలర్స్ ఇవ్వడం జరిగింది అన్నారు కూలర్లు బహుమానం చేయడంతో పేషెంట్లు ఆసుపత్రి సూపర్డెంట్ ఏవో అధికారులు హాస్పిటల్ సిబ్బంది సంతోషాన్ని వ్యక్తం చేశారు అనంతరం బ్రెడ్స్ అనేక రకాల పండ్లను పంపిణీ చేశారు ఇంకా ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్ మాజీ కార్పొరేటర్ జారతి రమేష్ కార్పొరేటర్లు చింతాకుల అనిల్ గుందేటి నరేంద్ర కుమార్ వాస్కుల బాబు కూరగాయల మార్కెట్ అధ్యక్షులు భారతి శ్రీనివాస్ గోరంటాల రాజు భాషాపాక సదానందం ఐలోని వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూమిని కాపాడాలి

## తహసిల్దార్ ను కోరిన లక్ష్మీనారాయణ పురం గ్రామస్తులు



పాలకుర్తి, మార్చి 26 (జనంసాక్షి) ఉమ్మడి రాష్ట్రంలో ఇందిరమ్మ కాలనీ కోసం ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమిని లక్ష్మీనారాయణ పురం గ్రామానికి చెందిన నరసింహ బట్టలు అమ్ముకునేందుకు ప్రయత్నిస్తూ హద్దులను తొలగించాడని, పేదల సంక్షేమం కోసం అప్పటి ప్రభుత్వం కొనుగోలు చేసిన ప్రభుత్వ భూమిని కాపాడాలని మండలంలోని లక్ష్మీనా రాయణ పురం గ్రామస్తులు మంగళవారం తహసిల్దార్ తీరందాస్ వెంకటేశం కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ పురం మాజీ సర్పంచ్ మల్యాల సరిత– పరశురాములు మాట్లాడుతూ మండలంలోని లక్ష్మీనారాయణ పురంలో ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కాలనీ కోసం అప్పటి మాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు సహకారంతో సర్వే నంబర్ 39, 41 లో 3 ఎకరాల 30 గుంటల భూమిని దేవరాజ భగవాన్ బట్టర్ వద్ద కొనుగోలు చేశారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల స్థలాల కోసం గ్రామంలో గల పేదలకు పట్టాల పంపిణీ చేశారని వివరించారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణంతో పాటు పార్కు, పోచమ్మ దేవాలయ నిర్మాణం కోసం గ్రామ పంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసి 10 గుంటల భూమిని కేటాయించామని తెలిపారు. 10 గుంటల భూమి హద్దులను తొలగించి కొనుగోలు చేసిన వ్యక్తి భగవాన్ బట్టర్ కుమారుడు నరసింహ బట్టర్ ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకునేందుకు ప్రయత్నిస్తున్నాడని తెలిపారు. పేదల అవసరాల కోసం ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమిని అమ్ముకునేందుకు యత్నిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ పురం గ్రామస్తులు గిలత్తుల అశోక్, పడిషే అశోక్, మజ్జిగ హైమ కుమార స్వామి, చీటూరి చెంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## మోడల్ స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ ప్రారంభం



**కొత్తగూడ మార్చి 26 జనంసాక్షి :**మోడల్ స్పోర్ట్స్ స్కూల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయడం కోసం మహబూబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న స్పోర్ట్స్ విద్యార్థుల సెలక్షన్ కొత్తగూడ స్పోర్ట్స్ ప్రధానోపాధ్యాయులు దేవదాస్ ఆధ్వర్యంలో సెలక్షన్స్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ జిల్లా డి డి మంకిడి ఎర్రయ్య,మహబూబాబాద్ ఎస్ ఓ మోహన్,వరంగల్ ఎస్ ఓ కిష్టర్ పాల్గొని సెలక్షన్ ప్రారంభించారు.అనంతరం డి డి ఎర్రయ్య మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్లో చదువుకోవడం ద్వారా విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు.ఈ నేల 27,28 రోజున కూడా సెలక్షన్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో పి డిలు కొమ్మలు,వెంకన్న,నాగేశ్వరావు,రమేష్,వెంకట్,విజయ లలిత,దేవేందర్ పి జి,సుదీర్ పాల్గొన్నారు.

## బిజెపి మండల ప్రధాన కార్యదర్శులుగా ఎంపిక





పెద్దవంగర మర్చి 26(జనం సాక్షి )బిజెపి మండల ప్రధాన కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎంపిక మంగళవారం మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయం వద్ద చిట్యాల గ్రామానికి చెందిన కొయ్యడి ముఖేష్ మరియు ఎల్బీ తండా గ్రామానికి చెందిన జాటోతు శంకర్ లను నియమిచ్చినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు ఉడుత శ్యామ్ పేర్కొన్నారు .అధ్యక్షుడు మాట్లాడుతూ .భారతీయ జనతా పార్టీ రాబోయే లోక్ సభ ఎన్నికల్లో పార్టీ గ్రామ గ్రామంలో బలోపేతం చేయాలన్నారు.తరువాత ముఖేష్ శంకర్, మాట్లాడుతూ.పార్టీకి నిబద్ధతతో పని చేస్తామని, నరేంద్ర మోడీ అభివృద్ధి పథకాలను, సంక్షేమ పథకాలను ప్రతి గ్రామం లో విస్తృతంగా తెలియపరస్తామని సమన్వయంతో కలిసికట్టుగా పార్టీని ముందుకు తీసుకెళ్తారని అన్నారు. మాకు ఈ అవకాశం ఇచ్చిన బిజెపి నాయకుల అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా అధ్యక్షుడు కట్టోజు భాస్కరాచారి బూత్ అధ్యక్షులు పనికర యాకయ్య , ఈదురు యాకన్న తదితరులు పాల్గొన్నారు

## దేవాలయ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**స్టేషన్ ఘన్పూర్, మార్చి 26 , (జనం సాక్షి ) :**మండలకేంద్రంలోని తిరుమలనాథస్వామీ దేవాలయం కు సంబంధించినభూమిలో కొందరువ్యక్తులు రేకులతో చుట్టూ ఫినిషింగ్ చేసుకుని కబ్జా చేశారని అట్టి వారిపై అధికారులుచర్యలుతీసుకోవాలని బజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ గోనెల రమేష్ అన్నారు.ఆక్రమించిన భూమిని సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని బస్టాప్ పక్కనే ఉన్న శ్రీ తిరుమల నాధ స్వామి దేవాలయ భూమి లో కొందరు పార్టిలైజర్ షాప్ వ్యాపారస్తులు రాజకీయనాయకుల అండదండలతో నిన్న రాత్రికి రాత్రే రేకులతో చుట్టూ ఫెన్సింగ్ వేసి దేవాలయ భూమిని కబ్జా పెట్టటడం జరి గిందని, ఈ చర్యను విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ తీవ్రంగా ఖండిస్తుందని, ఎవరైతే కబ్జాకు పాల్పడ్డా రో వారిపై సంభధిత అధికారులు చట్టపరపమైన చర్య లు తీసుకోవలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో దశల వారిగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించా రు.విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ స్టే ఘనపూర్ మండల శాఖ, బజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ గోనెల రమేష్. కో కన్వీనర్ గుర్రపు అరవింద్, మండలం కో కన్వీనర్ నీల అనిల్, గోరక్ష ప్రముఖ సందీప్, ఎస్సీ పరిరక్షణ సమితి ముక్కు స్వామి,హిందూ వాహిని గాధం రాకేష్, మంగ శ్రీకాంత్ ,లక్ష్మణ్ , వంశీ తదితరు లు పాల్గొన్నారు.

## నేడు ఓటు హక్కు ప్రాధాన్యత పై అవగాహన ర్యాలీ



**స్టేషన్ ఘన్పూర్, మార్చి 26 , (జనం సాక్షి) :**ఎన్నికలకమిషన్ ఆదేశాలమేరకు నేడు 27న ఉదయం 6 గంటలకు 5 కిలో మీటర్ల పరుగు పందెం కార్యక్రమం చేపట్టి ఓటు హక్కు ప్రాధాన్యత గురించి అవగాహన ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఆర్ డి ఒ, ఎన్ని కల రిటర్నింగ్ అధికారి ఘనపూర్ డి ఎస్ వెంకన్న అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ ఘనపూర్ వెంకటేశ్వర్లు, ఏ సి పి భీమ్ శర్మ ,సి ఐ ముస్కు రాజు, ఎస్ఐ నాగరాజు,డిప్యూటీ తహసీల్దార్ విజయ్ కుమా ర్, అర్ ఐ లు రవీందర్, అర్జున్, ప్రిన్సిపల్ లు మోడల్ స్కూల్ నమిలిగొండ ,సోషల్ వెల్ఫేర్ స్కూల్ పల్లగుట్ట క్రాస్ ఇతరపాఠశాలలు,కళాశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి 5 %ని% రన్ లో ఓటర్లు ,యూత్ పిల్లలు ,డిగ్రీ కళాశాల విద్యార్థులు ,ఎన్ సి సి విద్యార్థు లు, ఓటు హక్కు ఉన్న ప్రజలందరూ ఎక్కువ సంఖ్య లో పాల్గొనే ల తగు ఏర్పాట్లు చేయవలసిందిగా రెవెన్యూ ,పోలీస్, పంచాయతీ రాజ్ ,విద్య శాఖ ఇలా అన్ని శాఖల సమన్వయంతో తో ఇట్టి కార్యక్రమం ను విజయవంతంచేసేలా తగు సూచనలుజారీ చేసినారు. ఇట్టి 5 %ని% రన్ కార్యక్రమం ఎం పి డి ఒ కార్యాలయం ఘనపూర్ నుండి మొదలుకుని గాంధీ విగ్రహం నుండి నేషనల్ హై వే రోడ్డు వరకు వెళ్లి అక్కడి నుండి వెనక్కి మరలి జాఫర్గడ్ రోడ్డు మీదుగా ఫ్లై ఓవర్ బ్రిడ్జి మీద నుండి శివునిపల్లి గ్రామం మీదుగా వివేకానంద బొమ్మ నుండి రైల్వే ట్రాక్ కింద నుండి తిరిగి ఎం పి డి ఓ కార్యాలయం వరకు ఉంటుందని అన్నారు.

## ఉద్యమకారుల ఫోరం నూతన కార్యవర్గం ఎన్నిక



**భైంసా మార్చ్ 26 జనం సాక్షి** నిర్మల్ జిల్లా,ముధోల్ మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ నూతన కార్యవర్గం ఎన్నిక మంగళవారం రోజు ముధోల్ నియోజకవర్గం తెలంగాణా ఉద్యమకారుల ఫోరమ్ నాయకులు రోళ్ళ రమేశ్ ను అధ్యక్షతన ముధోల్ లోని పశుపతినాథ్ శివాలయం ప్రాంగణం హాల్ లో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.రోళ్ళ రమేశ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి అన్ని విధాలుగా ఆధుకుంటామని అన్నారు. కానీ ఉద్యమం సమయంలో కేసులు, FIRను పరిగణలోకి తీసుకోవడం తో పాటు ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న వారందరిని గుర్తించి ఆదుకోవాలని అన్నారు.ఇట్టి కార్యక్రమానికి నియోజకవర్గం ఉద్యమకారుల ఫోరమ్ అధ్యక్షులు పండిత్ రావు పటేల్ , తెలంగాణా ఉద్యమ చరిత్ర రచయితలు సామ జనార్ధన్ రెడ్డి , పుండలిక్ రావు సార్ , పీసర శ్రీనివాస్ గౌడ్ , బస్వరాజ్ సార్ , ఆసంవార్ సాయినాథ్ సార్ , ఉద్యమకారుడు P రాములు పాల్గొన్నారు. నూతన కార్యవర్గం మండల అధ్యక్షులుగా సోన్ కామ్లె దిగాంబర్, ఉపాధ్యక్షులుగా బండారి సాయినాథ్, కార్యదర్శిగా సంధురి యాదవ్, సహ కార్యదర్శిగా తాటోల్లా దశరథ్, కోశాధికారిగా తోడ్కర్ గోవింద్ పటేల్, సలహాదారులుగా వరగంటి ప్రకాష్, గుంజల నారాయణ, సభ్యులుగా ఉమాకాంత్,శంకర్, ప్రవీణ్ యాదవ్, పండరి,రాచారి, J భోజన్న, గంగాధర్, సాయినాథ్, గంగాధర్, హన్మాండ్లు, నారా యణ, గంగాధర్, లింగన్న, గంగాధర్, సాయినాథ్, దినేష్, Hమణికంఠ,M లక్ష్మణ్, సాయన్న తో పాటు మండల ఉద్యమకారులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కర్గే ను కలిసిన పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ



**చెన్నూర్, మార్చి, 26 (జనం సాక్షి)** పెద్ద పెల్లి పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ అధిష్టానం గడ్డం వంశీకృష్ణకు ప్రకటించడంతో ఏఐసిసి జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గేను కలిసి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ ,శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి, కుమారుడు వంశీకృష్ణ ను పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడంపై మల్లికార్జున్ కార్గేకు ధన్యవాదాలు తెలిపి తమ ఆశీస్సులు ఉండాలని కోరడం జరిగింది.

# ప్రభ బండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

## కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతర

## పోటాపోటీగా ప్రభ బండ్ల నిర్వహణ



**వరంగల్ ప్రతినిధి: మార్చి 26 (జనం సాక్షి)**కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా పిలువబడే కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతర మహోత్సవాల సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభ బండ్లను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ప్రారంభించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతరలో భాగంగా కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన ప్రభ బండ్లను టెంకాయలు కొట్టి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి, మాజీ కేంద్ర మంత్రి , మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ లు ముఖ్య అతిథిగా పాల్గొని కొమ్మాల లక్ష్మీ నరసింహస్వామి జాతరలో భక్తుల కోలహాల మధ్య ప్రభ బండ్లను అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి , నర్సంపేట మార్కెట్ మాజీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ తక్కలపల్లి రవీందర్రావు, టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ , నర్సంపేట మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, , ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నూరి కిరణ్ రెడ్డి, ఒలిగే నర్సింగరావు , మండల నాయకులు మట్ట రాజు, నర్సంపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పొదిలా నరేష్, బ్లాక్ యూత్ కాంగ్రెస్ బొమ్మినేని భరత్ రెడ్డి, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు నూనావాత్ జయరామ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మాదాసి సాంబయ్య, బీసీ సెల్ అధ్యక్షులు రామారావు,బీసీ సెల్ ఉపాధ్యక్షులు మట్ట పెద్ద రమేష్, వెంకటాపురం సర్పంచ్ హింగోలి రాజేశ్వరరావు, ధంజ్య నాయక్,మండల నాయకులు మట్ట చిన్న దయాకర్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తకొండ రవి వర్మ,యూత్ కాంగ్రెస్ నాయకులు కోరే రాజేష్, జంగిల్ నగేష్, రవి పటేల్,అమ్మ రోహిత్, ద్యాగం శివాజీ, అల్లాపురం ప్రదీప్, పోడేటి వినోద్, లెంకలపెల్లి రాజ్ కుమార్, కొలుగూరి సుమంత్, దుగ్గొండి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొలుగూరి కరుణాకర్,దుగ్గొండి మండలంలోని అన్ని గ్రామపార్టి అధ్యక్షులు , నాయకులు, పాల్గొన్నారు.

# విద్యార్థులను అభినందించిన కలెక్టర్ సిక్తా పట్నాయక్



**వరంగల్ ఈస్ట్, మార్చి 26 (జనం సాక్షి)** హనుమకొండ బాలసముద్రంలోని గురుకుల్ స్కూల్ విద్యార్థులు ఇటీవల హైదరాబాద్ లో నిర్వహించిన పోటీల్లో పలు అవార్డులు, నగదు ప్రోత్సాహకాల్ని అందకోగా హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అభినందనలు తెలిపారు .హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో గురుకుల్ స్కూల్ విద్యార్థులు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా మంగళవారం కలువగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అభినందించారు. తమ పాఠశాల విద్యార్థులు యూనిఫైడ్ క్యాష్ అవార్డు, సుచిర్ ఇండియా యంగ్ జీనియస్ అవార్డు, ఐన్స్టయిర్ మ్యాక్ అవార్డు, క్వెస్ట్ ఒలింపియాడ్ క్యాష్ అవార్డు, నంది అవార్డులను అందుకున్నట్లు పాఠశాల ప్రతినిధులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# చల్లా సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



**స్టేషన్ ఘన్పూర్ , మార్చి 26 , ( జనం సాక్షి ) :**మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్టేషన్ ఘనపూర్ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిర సమక్షంలో తాటికొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మాజీ వార్డు సభ్యులు బర్మా రాజయ్య, యూత్ నాయకులు బలిజ రాజు , తాడూరి సునీల్ ,పాలకుర్తి నాగరాజు దామెర శ్రీను, బొల్లం నాగరాజు ,పులి రవి,మేకల అనిల్, మహమ్మద్ మోసిన్ అలి, మహమ్మద్ షాహిద్ అమీర్ బాబా, మహమ్మద్ అరాఫత్, కాసర్ల తిరుమలేశ్ , రొయ్యల రాజు, గుర్రం రాజు,జక్కుల శివ తదితరులు వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిరా కాంగ్రెస్ పార్టీ కండువకప్పి పార్టీలోకి ఆహ్వానిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చల్ల సుధీర్ రెడ్డి, నాగరబోయిన శ్రీరాములు, బొందయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరి కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలి

## సంగం యువజన నాయకుడు : సేగ్యం గణేష్



**దంతాలపల్లి మార్చి 26(జనం సాక్షి)**కులవృత్తి జీవనధారంగా కుటుంబ జీవనాన్ని ఆరకోర సంపాదనతో తమ జీవితాలను నెట్టుకొస్తున్న కుమ్మరులకు వెంటనే కుమ్మరి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మహబూబాబాద్ జిల్లా కుమ్మరి సంఘం మండల యువజన నాయకులు గణేష్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని కులాలకు కులవృత్తుల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిందన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన అనంతరం ఇచ్చిన హామీ మేరకు బీసీ కులాల్లో కేవలం 14 కులాలకు మాత్రమే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసినప్పటికీ అందులో కుమ్మరి కులం లేకపోవడం దురదృష్టకరమన్నారు. చేతివృత్తుల ఆధారంపై జీవనం కొనసాగిస్తున్న కుమ్మరి కళాకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని గణేష్ ప్రభుత్వాన్ని కోరారు. లేనిచో కుమ్మరులు అంతా ఏకమై రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ప్రజా భవన్ ముట్టడి కార్యక్రమం చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

### నర్సరీలను పరిశీలించిన ఎంపీడీవో



**సిర్పూర్ మార్చి 27( జనం సాక్షి)**సిర్పూర్ టి మండలంలోని డోర్ పెల్లి మరియు కర్జెపల్లి గ్రామ పంచాయతీ నర్సరీలను తనిఖీలుచేసిన. ఎంపీడీవో సత్యనారాయణ, అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవిలో నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసి తిరిగి నాటుటకు ఆదేశించడం జరిగినది. తదుపరి ఎజిస్ ఫారం పనుల వద్ద ఉపాధి హామీ కూలీల హాజరు తనిఖీ చేశారు. టెక్నికల్ అసిస్టెంట్ చూపిన ప్రకారము పనులు చేస్తూ, ఉదయము పూట తొందరగా వచ్చి ఎండా కాలం లో తొందరగా పనుల పూర్తి చేసుకొని వెళుటకు ఉపాధి కూలీలకు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ డోర్ పెల్లి కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు,

# బైంసా డిపోను సందర్శించిన ఉమ్మడి జిల్లా

## డిప్యూటీ రీజియన్ మేనేజర్ ప్రవీణ్ కుమార్



**భైంసా మార్చ్ 26 జనం సాక్షి** నిర్మల్ జిల్లా,తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ భైంసా డిపో నీ మంగళవారం రోజు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డిప్యూటీ రీజియన్ మేనేజర్ ప్రవీణ్ కు మార్ సందర్శించారు వారి ఆధ్వర్య ంలో గేట్ మీటింగ్ నిర్వహిం చటం జరిగినది. ఇట్టి కార్యక్ర మంలో డిప్యూటీ రీజియన్ మేనే జర్ ప్రవీణ్ కుమార్ మాట్లా డుతూ విది నిర్వహణలో ఉద్యోగులు చాలా జాగ్రత్త వహించాలని ఆరోగ్యాన్ని కాపాడ ుకోవాలని అదేవిధంగా డిపో నుండి బస్ బయలు దేరే ముందు బస్ కండీషన్ డ్రైవర్స్ సరిగా చూసుకోవాలని చెప్పడం జరిగినది. అదేవిధంగా ఆర్టీసీ అద్దె బస్ లని చెక్ చేయడం జరిగినది. డిపో నందు డిప్యూటీ రీజియన్ మేనేజర్ చేతుల మీదుగా ఉద్యోగులకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగినది. రోజు రోజు కీ పెరుగుతున్న ఎండ తాకిడిని తట్టుకోవడం కోసం నీరు బాగా త్రాగాలి అదేవిధంగా ఆరోగ్యం పట్ల జాగ్రత్త తీసుకోవాలని ప్రయాణికులకు ఏటువంటి ఇబ్బంది కలగకుండా వారికి సేవలను అందించాలని తెలియజేశారుఇట్టి కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, చందు,సెక్యూరిటీ సిబ్బంది భగవంత్ రావు,ఆర్టీసీ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# రాజ్యాంగ రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## రాజ్యాంగ రక్షణ యాత్రకు టిఎంజేయు మద్దతు

## టీఎంజేయు జిల్లా అధ్యక్షుడు చంద శ్రీనివాస్



**మహబూబాబాద్ టౌన్ మార్చి 26 జనం సాక్షి న్యూస్**రాజ్యాంగ రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలంగాణ మాల జర్నలిస్టుల యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు చంద శ్రీనివాస్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో తెలంగాణ మాల జర్నలిస్టుల యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బేతమల సహదేవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు చంద శ్రీనివాస్ మాట్లాడారు. జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో మహానీయుల జయంతి ఉత్సవాల మాసాని పురస్కరించుకొని ఏప్రిల్ 2న ప్రారంభమయ్యే యూనియన్ సంపూర్ణ మద్దతును తెలియజేస్తుందని అన్నారు. అలంపూర్ గద్వాల్ నుండి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. అలాగే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 4న ఈ యాత్ర కొనసాగుతుందని ఈ యాత్రకు జిల్లాలో పనిచేస్తున్న ప్రతి మాల జర్నలిస్టులు తమ వంతు బాధ్యతగా మద్దతు ఇవ్వాలని, అలాగే ప్రతి ఒక్కరూ రాజ్యాంగ రక్షణ కోసం పాటుపడే విధంగా మద్దతును తెలియపరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్, ఉపాధ్యక్షులు బండ రాజ్ కుమార్, సహాయ కార్యదర్శి కొప్పుల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.